# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

బుధవారం, హైదరాబాద్ 09.07.2025 | 24 క్యారెట్లు 9,884.00 | కిలో వెండి 1,19,900 | 30 °C | సంపుటి:3 | సంచిక:191

www.vishalabharati.com


## ఢిల్లీలో బిజీ బిజీగా
# రేవంత్ రెడ్డి పర్యటన



- న్యూఢిల్లీలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన
- కేంద్ర మంత్రులతో సీఎం రేవంత్ వరుసగా భేటీలు
- కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో సమావేశం
- స్మార్ట్ సిటీకి మౌలిక సదుపాయాలకు అందించాలి
- హైదరాబాద్ - బెంగళూరు ఏరో డిఫెన్స్ కారిడార్ మంజూరు చేయాలి

2లో



## మాట తప్పడం రేవంత్ రెడ్డికి
# అలవాటే: కేటీఆర్

**ప్రజలను నోటికొచ్చిన హామీలతో మోసం చేసింది కాంగ్రెస్**

- చర్చకు రమ్మంటే పరార్ అవుతారని సెటైర్లు
- సోమాజీగూడ ప్రెస్ క్లబ్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- కోడంగల్‌లో రైతు భరోసా రాని వారి జాబితా సిద్ధం
- ఎరువుల బస్తాల కోసం సీఎం ఢిల్లీకి వెళ్లాడు

18 నెలలుగా రాష్ట్రంలోని 70 లక్షల రైతులు, కోట్లాది ప్రజలను నోటికొచ్చిన హామీలతో మోసం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. మొత్తం 420 హామీలిచ్చి, రచ్చ చేశారు కానీ చర్చకు రమ్మంటే పరార్ అవుతారని సెటైర్లు వేశారు. కేసీఆర్ వస్తారా, కేటీఆర్ వస్తారా అని సీఎం రేవంత్ రెడ్డి ఛాలెంజ్ చేశారు. ఆ సవాల్ స్వీకరించడంతో పాటు సోమాజీగూడ ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఉదయం 11 గంటలకు చర్చకు రావాలని సూచించాం. మాట మీద నిలబడని నేత రేవంత్ రెడ్డి కనుక ప్రెస్ క్లబ్ లో మేం హాల్ బుక్ చేసి చర్చకు రమ్మని పిలిస్తే ఏ నేత కూడా రాలేదన్నారు.

– విశాలభారతి, స్టేట్ బ్యూరో

మిగతా 2 లో



## బాహుబలి బలంతో
# కాంగ్రెస్ క్యాడర్



**తెలంగాణ కాంగ్రెస్‌లో పదవుల జోష్** | **సమర్థవంతమైన నాయకత్వానికి బాధ్యతలు**

- జిల్లా ఇన్‌చార్జ్‌ల నియామకాలతో పార్టీలో కొత్త ఊపు
- పార్టీని మరింత బలోపేతం చేయడానికి టీపీసీసీ వర్గాలు
- పాజిటివ్ మూడ్ లో కాంగ్రెస్ క్యాడర్ ఇప్పటికే కులగణన
- గేమ్ ఛేంజర్‌గా సన్నబియ్యం పథకం

2లో

## భద్రాద్రి రామయ్య భూములపై
# మరోసారి రగడ..!

- ఆక్రమణను అడ్డుకునేందుకు వెళ్లిన భద్రాచలం టెంపుల్ ఈవో
- ఈవోపై దాడికి దిగిన స్థానిక ప్రజలు
- దాడిని తెలంగాణ దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ తీవ్రంగా ఖండించారు
- దేవుడి భూములు రక్షించే ఈవోలపై దాడి చేస్తే ఊరుకోమని హెచ్చరించారు
- భూములను కబ్జా చేస్తే పీడీ యాక్టు పెడుతాం

2 లో





## మోదీ కానుకగా
# 20వేల ఫ్రీ సైకిళ్ళు

- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మరో రికార్డును సృష్టించనున్నారు
- కరీంనగర్ వేదికగా వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు
- విద్యార్థిని, విద్యార్థులు అందరికీ ఉచిత సైకిళ్ళను పంపిణీ చేయనున్నారు
- మొత్తం 20వేల సైకిళ్లను పంపిణీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్న బండి సంజయ్

2 లో

## భర్తను గొడ్డలితో నరికి చంపిన ఇద్దరు
# భార్యలు

2 లో

- తెలంగాణలోని జనగామ జిల్లాలో దారుణం జరిగింది
- ఇద్దరు అక్కా చెల్లెళ్లను పెళ్లి చేసుకున్న ఓ వ్యక్తి హత్యకు గురయ్యాడు
- ఇద్దరూ భర్తను అతి దారుణంగా గొడ్డలితో నరికి చంపారు
- ఈ హత్యకు పాత కక్షలే కారణమని స్థానికులు చెబుతున్నారు
- లింగాల ఘనపూర్ పోలీసులు వివరాలు సేకరించర్యలు



విశాల భారతి
తెలుగు దిన పత్రిక
బుధవారం
09.07.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
vishalabharathi Telugu Daily



### పిల్లలతో కనిపించకుండా వెళ్లిపోయిన గృహిణి

**జవహర్ నగర్, విశాలభారతి:**
తన చెల్లి నిశ్చితార్థం ఉందని, పక్కింటి మహిళని అడిగి నల్లపూసల తాడు తీసుకుని, పిల్లలతో ఆధార్ సెంటర్ కి వెళ్లి వస్తానని చెప్పి వెళ్లిన గృహిణి, కనిపించకుండా పోయిన ఘటన జవహర్ నగర్ పోలిస్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కాప్రా మండలం, బాలాజీ నగర్, సంతోష్ నగర్ కాలనీలో కొండం భగవాన్ రెడ్డి అనే వ్యక్తి తన భార్య రేణుక (30), పిల్లలతో కలిసి నివసిస్తుండేవారు. అయితే 5 గంటల ప్రాంతంలో భగవాన్ రెడ్డి రేణుకకు కాల్ చేయగా ఫోన్ స్విచ్ ఆఫ్ వచ్చింది. దానితో వెంటనే బంధువులకు, తెలిసిన స్నేహితులను, పరిసర ప్రాంతాలన్నీ వెతికాడు. అయినా వారి ఆచూకి తెలియకపో వడంతో తన భార్య, పిల్లలు కనిపించడం లేదని పోలీసులకు కంప్లైంట్ చేశాడు. బాధితుని ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.



# ఢిల్లీలో బిజీ బిజీగా రేవంత్ రెడ్డి పర్యటన

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
న్యూఢిల్లీలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన బిజీ బిజీగా సాగుతోంది. ఈ పర్యటనలో భాగంగా పలువురు కేంద్ర మంత్రులతో సీఎం రేవంత్ వరుసగా భేటీ అవుతున్నారు. అందులోభాగంగా మంగళవారం కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి సహాయ, సహకారాలు అందించాలని ఆయనకు సీఎం వినతి పత్రం అందజేశారు.

ఉమ్మడి మెదక్ జిల్లాలోని జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. అందులోభాగంగా జాతీయ పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి, అమలు ట్రస్ట్ ఆమోదించిన రూ. 596. 61 కోట్లను త్వరగా విడుదల చేయాలని కేంద్ర మంత్రికి ఆయన విజ్ఞప్తి చేశారు. స్మార్ట్ సిటీకి అవసరమైన నీటి సరఫరా, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాలకు ఆర్థిక సహాయం అందించాలని అడిగారు. హైదరాబాద్ – వరంగల్ పారిశ్రామిక కారిడార్‌లో భాగంగా వరంగల్ విమానాశ్రయానికి నిధులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని ఈ సందర్భంగా సీఎం రేవంత్ అభ్యర్థించారు. హైదరాబాద్ – బెంగళూరు ఏరో డిఫెన్స్ కారిడార్ మంజూరు చేయాలని కోరారు. అలాగే హైదరాబాద్ – విజయవాడ పారిశ్రామిక కారిడార్ ఫిజిబిలిటీని అధ్యయనం చేస్తున్నట్లు కేంద్ర మంత్రి దృష్టికి ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి తీసుకెళ్లారు.

ఆదిభట్లలో అత్యుత్తమ మౌలిక సదుపాయాలతో ప్రత్యేక రక్షణ, ఏరోస్పేస్ పార్కును తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని.. ఈ నేపథ్యంలో హైదరాబాద్ – బెంగళూరు పారిశ్రామిక కారిడార్‌ను ఏరో–డిఫెన్స్ కారిడార్‌గా మంజూరు చేయాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. పెట్టుబడులకు సిద్ధంగా ఉన్న వంద ప్లగ్ అండ్ ప్లే పారిశ్రామిక పార్కుల అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలు సమర్పిస్తామని.. వాటికి సైతం మోదీ ప్రభుత్వం మద్దతుగా నిలవాలని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పీయుష్ గోయెల్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు.




## భర్తను గొడ్డలితో నరికి చంపిన
# ఇద్దరు భార్యలు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
తెలంగాణలోని జనగామ జిల్లాలో దారుణం జరిగింది. ఇద్దరు అక్కా చెల్లెళ్లను పెళ్లి చేసుకున్న ఓ వ్యక్తి.. ఆ ఇద్దరు అక్కా చెల్లెళ్ల చేతిలోనే హతమయ్యాడు.. అక్కాచెల్లెళ్లు ఇద్దరూ భర్తను అతి దారుణంగా గొడ్డలితో నరికి చంపారు.. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ జరుపుతున్నారు. ఈ షాకింగ్ ఘటన జనగామ జిల్లా లింగాలఘనపూర్ మండలంలోని పిట్టలోనిగూడెంలో జరిగింది. కనకయ్య అనే వ్యక్తి ఇద్దరు భార్యల చేతిలో దారుణ హత్యకు గురయ్యాడు. కట్టుకున్న ఇద్దరు భార్యలు శిరీష, గౌరమ్మ.. కనకయ్యను గొడ్డలితో నరికి చంపడం కలకలం రేపింది. ఈ హత్యకు పాత కక్షలే కారణమని స్థానికులు చెబుతున్నారు.

సోమవారం అర్ధరాత్రి ఇద్దరు భార్యలు శిరీష, గౌరమ్మ.. కనకయ్యకు తీవ్ర వాగ్వివాదం జరిగింది. గొడవ కాస్తా తీవ్ర స్థాయికి చేరుకుని.. ఘర్షణకు దారితీసింది. ఈ క్రమంలో కోపంతో రగిలిపోయిన ఇద్దరు భార్యలు.. కనకయ్య పట్టుకుని.. ఒకరు రాయితో బలంగా మోదగా, మరొకరు గొడ్డలితో దాడి చేశారు. ఈ దాడిలో కనకయ్య అక్కడికక్కడే మృతి చెందాడు.

అయితే.. ప్రాథమిక సమాచారం ప్రకారం కనకయ్యకు ఇదే గ్రామానికి చెందిన శిరీష, గౌరమ్మ అనే అక్కా చెల్లెళ్లతో వివాహం జరిగింది. కొద్దిరోజుల క్రితం వీరి తల్లి హత్యకు గురయ్యింది. ఈ నేరంతో కొన్నిరోజుల పాటు కనకయ్య జైలు పాలయ్యాడు. అనంతరం అక్కా చెల్లెళ్లు తన తల్లి గారింటికి వెళ్ళి పోయారు.



జైలు నుండి బయటకు వచ్చిన కనకయ్య తన భార్యల వద్దకు వెళ్ళాడు.. ఈ క్రమంలో తన ఇద్దరు భార్యలతో ఘర్షణ చెలరేగింది. సహనం కోల్పోయిన ఇద్దరు భార్యలు అతనిపై దాడికి పాల్పడ్డారు.. గొడ్డలితో నరికి చంపారు.

సంఘటనా స్థలానికి చేరుకున్న లింగాల ఘనపూర్ పోలీసులు వివరాలు సేకరించి విచారణ చేపట్టారు. మృతదేహాన్ని జనగామ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. అయితే కనకయ్య గతంలోనే పలు వివాదాల్లో తలదూర్చి కేసుల పాలైనట్లు పోలీసులు చెబుతున్నారు. కాగా.. ఈ ఘటన సంచలనంగా మారింది.

## మాట తప్పడం రేవంత్ రెడ్డికి
# అలవాటే: కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)
ఏ బేసిన్ ఏ నదిలో ఉందో కూడా తెలియని నేత తెలంగాణ ముఖ్యమంత్రా అని జనం నవ్వుకుంటున్నారు. నీళ్ల , నిధులు, నియామకాలు తెలంగాణ నినాదం. వీటిని రేవంత్ రెడ్డి ఎలా ఫాలో అవుతున్నాడంటే.. ఏపీ సీఎం చంద్రబాబుకు కృష్ణా, గోదావరి నీళ్లు ఇస్తున్నాడు. కోవర్టు పాలన నడుస్తోంది. నీళ్లు ఆంధ్రాకు పోతే, నిధులు ఢిల్లీకి పోతున్నాయి. నియామకాలు ఆయన తొత్తులకు ఇస్తున్నాడు రేవంత్ రెడ్డి. ఆయన ఢిల్లీ పర్యటనపై ఓ కాంగ్రెస్ నేతతో మాట్లాడాను. రేవంత్ ఢిల్లీ ఎందుకు పోయాడని అడిగితే ఎరువుల బస్తాల కోసం ఢిల్లీకి వెళ్లాడని తెలిసింది. దూడకు గడ్డెయ్యాలని వెనుకటికి ఒకడు తాటిచెట్టు ఎక్కాడంట. రేవంత్ ఏ బస్తాలు తీసుకుని ఢిల్లీకి పోతున్నాడు. ఆయన ఓ పేటీఎం. పేమెంట్ కోటాలో సీఎం పదవి తెచ్చుకున్నాడు. రైతులు, మహిళలు, బీసీలు, ఎస్సీ, ఎస్టీలు, యువతపై ప్రేమ లేదు. హామీలు అమలు చేస్తలేదు.

కొడంగల్ లో కూడా రైతు భరోసా పడలేదు..
రైతు బంధు అయిపోయిందన్నారు. రేవంత్ రెడ్డి నియోజకవర్గం కోడంగల్ లో 670 మంది రైతులకు రైతు భరోసా రాని వారి జాబితా ఇదీ. రుణమాఫీ కాలేదని ఆత్మహత్య చేసుకున్న 600 మంది రైతుల వివరాలు మేం వెల్లడిస్తున్నాం. ఎరువుల కొరతతో రైతులు అల్లాడుతున్నారు. ఒక్క ఆధార్ కు ఒక్క బస్తా ఇస్తాడంట. గత రోజులు తెస్తామన్నాడు. నిజంగానే కరెంట్ కోత, ఎరువులు, విత్తనాల కోసం లైన్లలో నిల్చునే రోజులు తెచ్చాడు. ఇందిరమ్మ రాజ్యం అంటే



అక్రమ కేసులు, అణచివేతలు, ఎమర్జెన్సీని గుర్తుకుతెచ్చేలా పాలన చేస్తున్నాడు. నల్లబాలు అనే సోషల్ మీడియా వ్యక్తి ప్రశ్నించాడని కేసు పెట్టి అరెస్ట్ చేశారు.

కేసీఆర్ హయాంలో రుణమాఫీ జరిగింది. పంట కాలానికి ముందే రైతు బంధు నగదు ఏ ఇబ్బంది లేకుండా వారి ఖాతాల్లో జమచేశాం. ఇప్పుడు మళ్లీ పైరవీల పాలన వచ్చింది. రైతుల ఆత్మహత్యలతో కూడా రేవంత్ రెడ్డి చలించడం లేదు. వర్షాకాలం వచ్చినా పంపు హౌజ్ లు బోర్లు ఆన్ చేసి నీళ్లు వదలడం లేదు. రైతులు కోసం బీఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తూనే ఉంటుంది. ఈరోజు చర్చకు రాకపోయినా ఎప్పుడు చర్చకు వస్తారో డేట్, ప్లేస్ చెప్పాలని ' మరోసారి ఛాలెంజ్ చేశారు కేటీఆర్.

# బాహుబలి బలంతో కాంగ్రెస్ క్యాడర్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
తెలంగాణ కాంగ్రెస్‌లో పదవుల జోష్ కనిపిస్తోంది. సమర్థవంతమైన నాయకత్వానికి బాధ్యతలు అప్పగించి క్షేత్రస్థాయిలో పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేయానికి ఆ పార్టీ పూర్తి స్థాయిలో దృష్టి కేంద్రీకరించినట్టు తెలుస్తోంది. ఇటీవల తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలో వైస్–ప్రెసిడెంట్లు, జనరల్ సెక్రటరీలు, జిల్లా ఇన్‌చార్జ్‌ల నియామకాలతో పార్టీలో కొత్త ఊపు సంతరించుకుంది. ఈ నియామకాలు కేవలం పదవుల భర్తీ కోసం మాత్రమే కాకుండా, పార్టీ కోసం దశాబ్దాలుగా కష్టపడిన నాయకులకు గుర్తింపు ఇవ్వడం, సామాజిక న్యాయాన్ని పార్టీ పదవుల్లో అమలు చేసి చూపడం, క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి జరిగినట్టు టీపీసీసీ వర్గాలు చెబుతున్నాయి.

టీపీసీసీలో కొత్త ఆరంభం గత అసెంబ్లీ ఎన్నికల్లో విజయం, లోక్‌సభ ఎన్నికల్లో గణనీయంగా సీట్లు పెంచుకున్న కాంగ్రెస్ తదుపరి స్థానిక సంస్థల ఎన్నికల్లో తన ఆధిపత్యాన్ని ప్రదర్శిచేందుకు క్షేత్ర స్థాయిలో పార్టీ బలోపేతంపై దృషిసారించింది. అందులో భాగంగా ముందుగా టీపీసీసీ కొత్త కార్యవర్గ కూర్పును ప్రకటించింది. 27 మంది వైస్–ప్రెసిడెంట్లు, 69 మంది జనరల్ సెక్రటరీలతో జంబో కమిటీని ఏఐసీసీ ప్రకటించింది. ఈ నియామకాల్లో సామాజిక న్యాయం ఒక కీలక అంశంగా ఉంది. 70 శాతం మందిని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల నుంచి ఎంపిక చేసింది. పార్టీలో సీనియర్లతోపాటు యువ కులకు కూడా అందలమెక్కించింది. మరోవైపు జూలై 7న ఉమ్మడి జిల్లాల వారీగా 10 మంది నేతలను ఇంచార్జ్‌లుగా నియమించారు. స్థానిక నాయకత్వాన్ని బలోపేతం చేయడంతో పాటు, రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీని సమర్థవంతంగా నడిపించే బాధ్యతను పార్టీ వీరికి అప్పగించింది.

సామాజిక న్యాయ సమరభేరి కీలక పరిణామం
ఇక ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే ఇటీవల హైదరాబాద్ పర్యటన సందర్భంగా పీఏసీ, టీపీసీసీ విస్తృత కార్యవర్గ సమావేశాల్లో పాల్గొని పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. సంస్థాగతంగా పార్టీ బలోపేతానికి, పదవుల భర్తీపై కీలక ఆదేశాలు ఇచ్చారు. అందులో భాగంగానే ఉమ్మడి జిల్లాలకు ఇంచార్జ్‌ల నియామకం జరిగినట్టు తెలుస్తోంది. ఇక గ్రామ స్థాయి అధ్యక్షులతో జరిగిన సామాజిక న్యాయ సమరభేరి కాంగ్రెస్‌లో కొత్త జోష్ నింపినట్టు తెలుస్తోంది. గతంలో ఎన్నడ లేని విధంగా గ్రామ స్థాయి అధ్యక్షులతో ఏఐసీసీ అధ్యక్షుడు సమావేశం నిర్వహించడం ఇదే తొలిసారి అని, పార్టీ క్షేత్ర స్థాయి నాయకత్వానికి అధినాయకత్వం ఇస్తున్న ప్రాధాన్యతకు ఇదే నిదర్శనమని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. రాబోయే రోజుల్లో కష్టపడి పనిచేసిన వారిని స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించే బాధ్యత తనదే అని ముఖ్యమంత్రి రేవంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రకటన క్యాడర్‌లో ఫుల్ జోష్ నింపింది. జూలై 4న జరిగిన సామాజిక న్యాయ సమరభేరి తెలంగాణ కాంగ్రెస్‌లో సంస్థాగత మార్పులకు కీలక పరిణామంగా నేతలు అభివర్ణిస్తున్నారు.

సామాజిక న్యాయ సమరభేరి కీలక పరిణామం
ఇక ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే ఇటీవల హైదరాబాద్ పర్యటన సందర్భంగా పీఏసీ, టీపీసీసీ విస్తృత కార్యవర్గ సమావేశాల్లో పాల్గొని పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. సంస్థాగతంగా పార్టీ బలోపేతానికి, పదవుల భర్తీపై కీలక ఆదేశాలు ఇచ్చారు. అందులో భాగంగానే ఉమ్మడి జిల్లాలకు ఇంచార్జ్‌ల నియామకం జరిగినట్టు తెలుస్తోంది. ఇక గ్రామ స్థాయి అధ్యక్షులతో జరిగిన సామాజిక న్యాయ సమరభేరి కాంగ్రెస్‌లో కొత్త జోష్ నింపినట్టు తెలుస్తోంది.

గతంలో ఎన్నడ లేని విధంగా గ్రామ స్థాయి అధ్యక్షులతో ఏఐసీసీ అధ్యక్షుడు సమావేశం నిర్వహించడం ఇదే తొలిసారి అని, పార్టీ క్షేత్ర స్థాయి నాయకత్వానికి అధినాయకత్వం ఇస్తున్న ప్రాధాన్యతకు ఇదే నిదర్శనమని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. రాబోయే రోజుల్లో కష్టపడి పనిచేసిన వారిని స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించే బాధ్యత తనదే అని ముఖ్యమంత్రి రేవంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రకటన క్యాడర్‌లో ఫుల్ జోష్ నింపింది. జూలై 4న జరిగిన సామాజిక న్యాయ సమరభేరి తెలంగాణ కాంగ్రెస్‌లో సంస్థాగత మార్పులకు కీలక పరిణామంగా నేతలు అభివర్ణిస్తున్నారు. పాజిటివ్ మూడ్ లో కాంగ్రెస్ క్యాడర్ ఇప్పటికే కులగణన, ఎస్సీ వర్గీకరణ వంటి అంశాలతో దేశవ్యాప్త చర్చను లేవనెత్తడం ద్వారా కాంగ్రెస్ అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ అంశాలు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తమకు అనుకూలంగా పనిచేస్తాయని ఆశాభావంగా ఉంది. బీసీలకు ఇచ్చిన హామీ మేరకు పెంచిన రిజర్వేషన్లతోనే ఎన్నికలకు వెళ్లాలనే కృతనిశ్చయం కాంగ్రెస్ ఉన్నట్టు తెలుస్తోంది. దీనికి తోడుగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పార్టీని ప్రజలకు మరింత చేరువ చేస్తాయని కాంగ్రెస్ నేతలు అంటున్నారు.

ముఖ్యంగా సన్నబియ్యం పథకం గేమ్ ఛేంజర్‌గా ఆ పార్టీ నేతలు భావిస్తున్నారు. ఖర్గే కూడా ఇదే అంశాన్ని లేవనెత్తాని గుర్తు చేస్తున్నారు. ఇక ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత కరెంటు, సన్నబియ్యం, రూ.500కే గ్యాస్ వంటి హామీలకు గ్రామీణా ప్రాంతాల్లో ప్రజల ఆమోదం ఉండడం తమకు అనుకూలాంశం అని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. ఇక జూలై 14న 2.89 లక్షల మందికి కొత్త రేషన్ కార్డుల జారీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టనుంది. ఈ పరిణామాల నేపథ్యంలో సంస్థాగతంగా పార్టీ బలోపేతం, సంక్షేమ పథకాల అమలు స్థానిక సంస్థల ఎన్నికల్లో తమకు తిరుగులేని విజయాన్ని అందిస్తాయని కాంగ్రెస్ నేతలు ఆశాభావంగా ఉన్నట్టు కనిపిస్తోంది.



# చెప్పింది చేయడమే వైఎస్ఆర్ లక్షణం

**చర్లపల్లి, విశాలభారతి:**
చెప్పింది పూర్తయ్యేవరకు చేసేదే దివంగత నేత వైఎస్ఆర్ అని చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్, జీహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బొంతు శ్రీదేవి యాదవ్ అన్నారు. మంగళవారం వైఎస్. రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగ డివిజన్ పరిధిలోని భరత్ నగర్లో ఆయన ఫోటోకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగ ఆమె మాట్లాడుతూ ప్రజల పాలనకు సజీవ చిహ్నమని, రైతు బిడలకు ధైర్యదాయక నేతని, నిరుపేదలకు ఆశాజ్యోతని, పేదలకోసం ప్రవేశ పెట్టిన 108 వంటి పథాకలతో అనేకమందికి జీవనోపాధి కలిగించిన మహానాయకుడని, ఆయన సేవలు చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# మోదీ కానుకగా 20వేల ఫ్రీ సైకిళ్ళు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మరో రికార్డును సృష్టించనున్నారు. కరీంనగర్ వేదికగా వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఆయన తన పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదివే విద్యార్థిని, విద్యార్థులు అందరికీ ఉచిత సైకిళ్ళను పంపిణీ చేయనున్నారు. మొత్తం 20వేల సైకిళ్లను పంపిణీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్న బండి సంజయ్ దీనికోసం సి ఎస్ ఆర్ ఫండ్స్ ను చెల్లించి సైకిల్స్ కొన్నారు.

విద్యార్థినీ విద్యార్థులకు సైకిల్స్ పంపిణీ
బ్రాండెడ్ సైకిల్ కంపెనీకి ఆర్డర్ ఇచ్చి 20 వేల సైకిళ్ళను కొనుగోలు చేశారు. రేపు ఈ సైకిల్స్ పంపిణిని కరీంనగర్లోని అంబేద్కర్ స్టేడియం వేదికగా నిర్వహించనున్నారు. రేపు ఉదయం 11 గంటలకు బండి సంజయ్ తన చేతుల మీదుగా సైకిల్స్ ను విద్యార్థినీ విద్యార్థులకు అందజేయనున్నారు. ఇక ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో ఏర్పాట్లు చేశారు.

**కరీంనగర్ లో సైకిళ్ళ పంపిణీ...**
ఈ కార్యక్రమంలో బండి సంజయ్ తో పాటు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, నగర పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తోపాటు జిల్లా అధికార యంత్రంగా హాజరుకానున్నారు. బండి సంజయ్ ఈ సైకిళ్ల పంపిణి బాధ్యతలు జిల్లా కలెక్టర్ కు అప్పగించారు. కరీంనగర్ లోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలు, మండలాలు, గ్రామాల వారీగా ఈ సైకిల్స్ ను పంపిణీ చేయనున్నారు.

నెలరోజుల్లో సైకిల్స్ పంపిణీ పూర్తి చెయ్యాలన్న బండి సంజయ్...
నెల రోజుల్లో ఈ సైకిల్స్ పంపిణీ పూర్తిచేయాలని, పాఠశాలలో చదువుకునే ప్రతి విద్యార్థికి సైకిల్ అందజేయాలని బండి సంజయ్ కోరారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ కానుకగా సైకిల్స్ ను బండి సంజయ్ విద్యార్థులకు అందించనున్నారు. ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లే నిరుపేద విద్యార్థులు రవాణా సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్న విషయం బండి సంజయ్ దృష్టికి రాగా, బండి సంజయ్ ఈ నిర్ణయం తీసుకున్నారు.

**పుట్టినరోజున మోదీ కానుకగాప్రభుత్వ స్కూల్స్ పిల్లలలకు సైకిల్స్**
సహజంగా రాజకీయ నాయకులు ఎవరైనా సరే తమ పుట్టినరోజులు వస్తున్నాయంటే కేకులు కట్ చేసి, ఊరువాడ సంబరాలు చేస్తారు. కానీ అందుకు భిన్నంగా బండి సంజయ్ గత కొన్ని సంవత్సరాలుగా తన పుట్టినరోజును పేద వర్గాలకు సేవ చేయడానికి కేటాయిస్తున్నారు. పేదలకు విద్య , వైద్యం అందని ద్రాక్షలా మారకుండా ఉండడం కోసం తనవంతుగా బండి సంజయ్ వారికి చేయూతనిస్తూ వైవిధ్యభరితమైన సేవా కార్యక్రమాలను చేపడుతున్నారు. ప్రస్తుతం కరీంనగర్ లో విద్యార్థిని విద్యార్థులకు సైకిల్స్ పంపిణీ కార్యక్రమం ద్వారా బండి సంజయ్ తన ఉదారతను మరోమారు చాటుకున్నారు.

# భద్రాద్రి రామయ్య భూములపై మరోసారి రగడ..!

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
అల్లూరి జిల్లా పురుషోత్తమపట్నంలో దేవాలయ భూములు ఆక్రమణను అడ్డుకునేందుకు వెళ్లిన భద్రాచలం టెంపుల్ ఈవో రమాదేవిపై దాడిని తెలంగాణ దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ తీవ్రంగా ఖండించారు. దేవుడి భూములు రక్షించే ఈవోలపై దాడి చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. రాష్ట్రంలో ఎక్కడైనా.. రూల్స్ విరుద్ధంగా ఎండోమెంట్ భూములను కబ్జా చేస్తే పీడీ యాక్టు పెడుతాం. ఈ విషయంలో గతంలోనూ తాము స్పష్టం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. భద్రాచలం రామాలయ భూములు పురుషోత్తపట్నం (ఏపీ)లో కబ్జాకి గురవుతుండగా అడ్డుకున్న ఈవో రమాదేవిపై దాడి చేయడం సహేతుకం కాదన్నారు మంత్రి సురేఖ.

ఈ విషయంలో ఏపీ ప్రభుత్వం, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక చొరవ తీసుకొని సమస్యను పరిష్కారం చేయాలని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అభ్యర్థించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రమాదేవిని మంత్రి కొండా సురేఖ ఫోన్ చేసి పరామర్శించారు. డిపార్టుమెంటు నుంచి అన్ని విధాలుగా అండగా ఉంటామని వైద్యుల సూచన మేరకు చికిత్స పొందాలని రమాదేవికి మంత్రి సురేఖ సూచించారు.

**దేవుడి భూమిపైనే కన్నేస్తారా..**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ 11ఏళ్ల క్రితం రెండుగా విడిపోయాయి. అయితే రాష్ట్ర విభజన సమయంలో రాష్ట్రాల ఆస్తులు, హక్కుల పంపకాలు జరిపినప్పటికి అవి ఇంకా పూర్తిగా చెలామణి కావడం లేదు. అందులో ముఖ్యమైనవి నదీ జలాల పంపకం, రెండోది విలీన మండలాలు, మూడోది ఆస్తులు. వీటిలో భాగంగానే మంగళవారం అల్లూరి జిల్లా పురుషోత్తమపట్నంలో ఉన్న భద్రాద్రి రాముల వారి భూములు అక్కడి స్థానిక గ్రామస్తులు ఆక్రమించుకున్నారనే వార్త తెలిసి .. భద్రాచలం టెంపుల్ ఈవో రమాదేవి పురుషోత్తమపట్నం వెళ్లారు. అదే సమయంలో అక్కడి స్థానికులు ఆమెన అడ్డుకున్నారు. ఆ తర్వాత ఆమెపై దాడి చేయడం కూడా జరిగింది. స్థానికుల దాడిలో ఈవోతో పాటు వెంట వెళ్లిన ఆలయ సిబ్బంది గాయపడ్డారు. స్పృహతప్పి పడిపోవడంతో ఆమెను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

**900 ఎకరాల్లో కొంత ఆక్రమణకు గురి...**
ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో భద్రాద్రి రాముడికి సుమారు 1,300 ఎకరాల భూమి ఉండగా అందులో అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం పురుషోత్తపట్నంలోనే గరిష్ఠంగా 889. 5 ఎకరాలు ఉంది. పురుషోత్తపట్నంలోని భూమి ఎక్కువ భాగం ఆక్రమణకు గురైంది. కోర్టు తీర్పు ప్రకారం ఈ భూమిపై దేవస్థానానికి హక్కులు లభించాయి. వీటిని పురుషోత్తపట్నం వాసులు పరిగణనలోకి తీసుకోవటం లేదు.

**దేవాదాయ భూముల కోసం గొడవ..**
రాములవారి భూములు ఆక్రమణకు గురి కాకుండా చూడటానికి పురుషోత్తపట్నంలోకి ప్రవేశించే మార్గంలో పిల్లర్లతో నిర్మాణ పనులు చేపడుతున్నారనే సమాచారం అందుకున్న ఆలయ సిబ్బంది అక్కడికి చేరుకున్నారు. అనుమతి లేకుండా ఇళ్ల నిర్మాణం చేయవద్దని, ఇది పూర్తిగా రాముడి భూమి అని వివరించరు. కోర్టు తీర్పులతో దేవుడి పేరిట పట్టాదారు పాసు పుస్తకాలు ఉన్నాయని వెల్లడించారు. అయితే ఈవో అభ్యంతరాలు వినకుండా.. స్థానికులు ఈవోపై దాడి చేశారు. దీంతో ఆమె సృహా కోల్పోయిన పరిస్థితి నెలకొంది.

## వైయస్సార్ ఆశయ సాధన కోసం
# ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలి

**కూకట్ పల్లి, విశాలభారతి:**
దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చేసిన సేవలు చిరస్మరణీయమని టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. కేపిహెచ్బి కాలనీ బస్టాండ్ లో ఉన్న రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో రమేష్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా రాజశేఖర్ రెడ్డి ఫీజు రీయింబర్స్మెంట్ ఆరోగ్యశ్రీ వంటి వినూత్నమైన పథకాలను ప్రవేశపెట్టి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బాలాజీ నగర్ లో కృష్ణ రాజ్ పుత్ ఆధ్వర్యంలో బాలనగర్ లో నాగిరెడ్డి ఆధ్వర్యంలో అల్లాపూర్ మస్తాన్ రెడ్డి రంగారావు ఆధ్వర్యంలో ప్రాంతాల్లోనూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి రమేష్ నివాళులర్పించారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు,మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్ ,బ్లాక్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు,డివిజన్ అధ్యక్షులు,డివిజన్ మహిళా అధ్యక్షురాలు,యూత్ కాంగ్రెస్, నాయకులు,మైనారిటీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
బుధవారం
09.07.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
vishalabharathi Telugu Daily




# బాలిక కిడ్నాప్ కలకలం



**రాజేంద్రనగర్, విశాలభారతి:**
ఓ చిన్నారి కిడ్నాప్ గురైంది. శంషాబాద్ ఎయిర్పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో 6 సంవత్సరాల బాలిక కిడ్నాప్ కలకలం రేపింది. కీర్తన అనే మైనర్ బాలిక కిడ్నాప్ కు గురైంది. తన తల్లి తో కలిసి బయటికి వెళ్లిన బాలిక కీర్తనకు మాయమాటలు చెప్పి గుర్తుతెలియని మహిళ కిడ్నాప్ చేసింది. కాసేపటి తర్వాత తన కూతురు కనిపించక పోవడంతో విషయాన్ని గమనించిన చిన్నారి తల్లి శంషాబాద్ ఎయిర్పోర్ట్ పోలీసులకు సమాచారం అందించింది. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. కిడ్నాప్ గురైన మైనర్ బాలిక ను వెతికే పనిలో పడ్డారు. ఇది ఇలా ఉండగా పోలీసులు బాలికను కిడ్నాప్ చేసిన ఓ అనుమానిత మహిళ ఫోటోను విడుదల చేశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మూడు బృందాలతో చిన్నారి కోసం గాలిస్తున్నట్లు ఇన్స్పెక్టర్ బాలరాజు తెలిపారు.




# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

- సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఆందోజు రవీంద్ర చారి

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
జులై 9 న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఆందోజు రవీంద్ర చారి కోరడం జరిగింది. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఒక పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని అనగా దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని వివిధ కార్మిక సంఘాల పిలుపులో భాగంగా ఏఐటీయూసీ అబ్దుల్లాపూర్ మెట్టు మండల ప్రధాన కార్యదర్శి అజ్మీర హరిసింగ్ నాయక్ ఆధ్వర్యంలో రావి నారాయణరెడ్డి కాలనీ సిపిఐ పార్టీ కార్యాలయం నందు మీడియాతో మాట్లాడడం జరిగింది. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, కార్మికులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం 26,000 అమలు చేయాలి, పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలి. యన్ పి ఎస్, యు పి ఎస్ ను రద్దు చేయాలి, స్కీన్ వర్కర్స్ కి కనీస వేతనం ఈ ఎస్ ఐ, పి ఎఫ్, గ్రాటిట్యూటీ రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, వ్యవసాయ ఉత్పత్తులకు కనీసం మద్దతు ధర చట్టం అమలు చేయాలి, కార్మికుల డిమాండ్ ను సాధించాలనే సంకల్పంతో ఏఐటీయూసీ ఇతర కార్మిక సంఘాల ఐక్య పోరాటం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు. కేతరాజు నర్సింహా, బిఓసి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి ప్రసాద్, మంగళపల్లి రవి, ధూపం నిరంజన్, సైదుల్ ముదిరాజ్, సుధాకర్, బాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




# అంగన్వాడి కేంద్ర స్థలాన్ని ఆక్రమించిన కాంగ్రెస్ నాయకుడుపై ఫిర్యాదు

**వాజేడు, విశాలభారతి:**
మండల కేంద్ర చంద్రుపట్ల గ్రామపంచాయతీలో గత కొన్ని సంవత్సరాల క్రితం అంగన్వాడి బిల్డింగ్ నిర్మించడం జరిగింది. చంద్రుపట్ల గ్రామానికి చెందిన ఎగ్గడి అంజయ్య అనే వ్యక్తి అంగన్వాడి కేంద్రానికి కేటాయించిన స్థలాన్ని ఆక్రమించి ఈ స్థలం నాది అంటూ అంగన్వాడి టీచర్ ను బెదిరిస్తూ ఆ స్థలం చుట్టు కంచవేసి ఆక్రమించడం జరిగింది. అంగన్వాడి కేంద్రానికి కేటాయించిన స్థలం అక్రమ దారుడు నుండి ఇప్పించండి అంటూ వాజేడు మండలం తాసిల్దార్ శ్రీనివాస్ కు చందుపట్ల గ్రామస్తులు ఆ వ్యక్తి పై ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ విజయనిర్మల, గ్రామస్తులు తొంగల్ సత్యనారాయణ, వనపర్తి దేవయ్య, నరెడ్ల రమేష్, శ్రీకాంత్, గడ్డం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.




# జవహర్ నవోదయ శాశ్వత భవనం ఏర్పాటు చేయాలి

**కీసర, విశాలభారతి:**
మేడ్చల్ జిల్లాకు కొత్తగా జవహర్ నవోదయ విద్యాలయంను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది. మేడ్చల్ జిల్లాలోని కీసర ఎంపిడిఓ కార్యాలయంలో తాత్కాలికంగా జిల్లా యంత్రాంగం జవహర్ నవోదయ విద్యాలయంను ఏర్పాటు చేస్తుంది. మంగళవారం కీసర ప్రెస్ క్లబ్ లో బిజెపి రాష్ట్ర నాయకుడు మాజీ ఎంపీటీసీ సింగ్గి రెడ్డి వెంకట్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే అతి పెద్ద శైవ క్షేత్రం కీసర గుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి దేవాలయం ఉంది అని గుర్తుచేశారు. హైదరాబాద్ కు అతి సమీపంలో కున్న క్షేత్రం అంటేనే కీసర గుట్ట ఇప్పటికి స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అయినా ఎలాంటి అభివృద్ధికీ నోచుకోలేదు మన ప్రాంతం అని అన్నారు. కీసరగుట్ట పైన లేదా భోగారం గ్రామంలోనీ సర్వే నెంబర్ 283 లో 68 ఎకరాల ప్రభుత్వ భూమిలో సదరు జవహర్ నవోదయ విద్యాలయంను శాశ్వతంగా ఏర్పాటు చేయాలి అని త్వరలో జిల్లా కలెక్టర్ ను జిల్లా ఇంచార్జ్ మంత్రినీ కూడా కలుస్తాం అని తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి పరిశీలన

**చౌటుప్పల్, విశాలభారతి:**
పట్టణ కేంద్రంలోని చౌటుప్పల్ పురపాలక సంఘం100 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈరోజు 12వ వార్డు నందు మున్సిపల్ కమిషనర్ జి. వెంకట్రాంరెడ్డి డోర్ టు డోర్ అవేర్నెస్, హోమ్ కంపోస్టింగ్, చెత్తను తలగబెట్టవద్దని సూచన చేయడం,ప్లాస్టిక్ను వాడకూడదని వార్డు ప్రజలకు వివరించడం జరిగింది. వారిచే స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. తదనంతరం1వ,2వ వార్డులలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని,మున్సిపల్ కమిషనర్ వెంకట్ రామ్ రెడ్డి పర్యవేక్షించి, తదనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఇల్లు నిర్మాణం చేయాల్సినవారు తొందరగా ఇల్లు నిర్మాణం చేసుకోవాలని,ఆర్థికపరంగా ఏమైనా ఇబ్బందులు ఉంటే మహిళా సంఘాల ద్వారా లోన్ల అవకాశం ఇస్తారని అన్నారు. కార్యక్రమంలో మేనేజర్ శ్రీధర్ రెడ్డి,సీనియర్ అసిస్టెంట్ రఘుపతి ఇంచార్జి సానిటరీ ఇన్స్పెక్టర్,హనుమాన్ ప్రసాద్, మెప్మా టిఎంసి కవిత, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ రేణు కుమార్, వార్డ్ ఆఫీసర్లు, ఆర్ పి,సిబ్బంది, వార్డుఆఫీసర్లు బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు.



# అక్రమ నిర్మాణాలకు అడ్డాగా హయత్ నగర్ సర్కిల్



- భారీగా ప్రభుత్వ ఖజానాకి గండి
- అదిగో ఇదిగో అంటూ కాలయాపన చేస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు
- మామూళ్ల మత్తులో ఉన్నతాధికారులు
- గాడ నిద్ర ఉన్నారా? లేక కావాలని నటిస్తున్నారా!
- ఎవరికి వారే అన్నట్లుగా సిబ్బంది పనితీరు

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
అక్రమ నిర్మాణాలకు అడ్డాగా హయత్ నగర్ సర్కిల్ మారిందని హయత్ నగర్ డివిజన్ పరిధిలో ఉన్నటువంటి డిఫెన్స్ కాలనీ, మేధాని కాలనీ,నేషనల్ హైవే 65 రోడ్డు నందు యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్న నిర్వాహకులు అక్రమ కట్టడాలు పుట్టగొడుగుల వెలుస్తున్న పట్టించుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు పైరవీ కారుల అండదండలతో అనుమతులు లేకుండా దర్జాగా షెడ్ల నిర్మాణం చేపడుతూ ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపడుతున్నారు ఇదే విషయంపై అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోకపోవడం లేదు పైగా కొంతమంది సిబ్బంది చేతివాటం ఉపయోగిస్తున్నారు, పైరవీకారుల వల్ల అక్రమ నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి అధికారుల అండదండతో రాత్రికి రాత్రే నిర్మాణాలు చేపడుతూ ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్న షెడ్డు నిర్వాహకులు మనసురాబాద్ డివిజన్లోని విజయనగర్ కాలనీ కమాన్ పక్కన అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతున్నారని స్థానికులు ఆరోపణలు చేసిన ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో పాటు మొద్దు నిద్రలో ఉన్నట్లు తెలుస్తుంది నిర్వాహకులకు ఎలాంటి నోటీసులు అందజేయకుండా నిర్మాణం పూర్తయ్యే వరకు కాలయాపన చేస్తూ ఉన్నారని స్థానికులు ఆరోపించారు, అలాగే మిథాని కాలనీ నందు మరొక షెడ్డు నిర్వాహకులు రాజకీయ నాయకుల పేర్లు చెబుతూ అధికారులను మభ్యపెడుతూ యదేచ్ఛగా షెడ్ నిర్మాణం చేపడుతున్నారని స్థానికులు తెలుపగా ఇప్పటివరకు సేటుపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందని స్థానికులు నీవేరపోతున్నారు.

దీనికి తోడు డిఫెన్స్ కాలనీ నందు ఎలాంటి అనుమతులు లేకుండా ఒక భారీ ఎత్తున షెడ్డు నిర్మాణం చేపడుతున్న నిర్వాహకునిపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టకుండా సేటు నిర్మాణం మాత్రం రాత్రికి రాత్రి చేస్తూ నిర్మాణ పనులను పూర్తి చేసుకోవడం జరుగుతుందని కానీ ఈ నిర్మాణంలో అధికారుల కనుసన్నాల్లోనే జరుగుతున్నాయని స్థానికులు తెలిపారు. వారు చూసి చూడనట్లుగా వ్యవహరించడానికి గల కారణాలేంటో తెలియడం లేదు, ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న అక్రమ నిర్మాణాలను చేపడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రత్యేకంగా అక్రమార్జన మీద శ్రద్ధ పెట్టాలని అక్రమ లపై ఎన్ని ఫిర్యాదులు వచ్చినా ఇదిగో అదిగో అంటూ కాలయాపన చేస్తున్నారే తప్ప ఆ అక్రమాలపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందని ముక్కు మీద వేలు వేసుకుంటున్నారు.

కమర్షియల్ నిర్మాణాలు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి అయినా అధికారులు నామమాత్రపు నోటీసులు పంపిస్తూ తప్ప అక్రమ నిర్మాణదారులపై మాత్రం ఎలాంటి చర్యలు చేపట్టకుండా ఖాళీయాపన చేస్తున్నారని తెలిసిన ఇందుకు పట్టించుకోవడం లో చోద్యం చూస్తున్నారని విమర్శలు టౌన్ ప్లానింగ్ అధికారులపై వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.





# దేవాలయ అభివృద్ధికి నూతన ధర్మకర్తలు కృషి చేయాలి

**ఎల్బీనగర్, విశాలభారతి:**
ఎల్బీనగర్ లోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ నూతన ధర్మకర్తల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ , స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య హాజరయ్యారు. వారికి ఆలయ చైర్మన్ లక్ష్మణ్ , ఈవో ప్రేమ్ కుమార్ తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రమాణ స్వీకారం చేసిన నూతన ధర్మకర్తలు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. దేవాలయ అభివృద్ధికి నూతన ధర్మకర్తలు కృషి చేయాలని, భక్తులకు మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు సమిష్టి నిర్ణయాలతో ముందుకు నడవాలని ఈ సందర్భంగా మధుయాష్కీ పేర్కొన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం నివాసయోగ్యమైన ప్రాంతమని, ఇలాంటి ప్రాంతంలో ప్రజలకు ఆధ్యాత్మిక చింతన, భక్తి కార్యక్రమాల నిర్వహణకు ఆలయాల అభివృద్ధి అవసరమన్నారు. ప్రభుత్వం తరపున దేవాదాయశాఖ తరపున ఎలాంటి సహాయ సహకారాలు అవసరం ఉన్న తాను అండగా ఉండి అభివృద్ధికీ కృషి చేస్తానని సూచించారు. సిరిసిల్ల రాజయ్య మాట్లాడుతూ.. భారతదేశం అంటేనే భిన్నత్వంలో ఏకత్వం అన్నారు. అన్ని కులాలు , మతాలు, ప్రాంతాలు, భాషలను.. ప్రజలు పరస్పరం గౌరవించుకొని ముందుకు సాగుతుంటారని, కుటుంబ వ్యవస్థ చాలా గొప్పది అన్నారు. ప్రజల్లో ఆధ్యాత్మిక భక్తి భావాలు పెంపొందించేందుకు దేవాలయాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలుగా చెరుకు భవాని శంకర్, సాయి కుమార్, బాలకృష్ణ, పార్వతి, తీగుళ్ల యాదగిరి, భరత్ కుమార్ యాదవ్, జాలె వెంకటరెడ్డి, దేవిక, ఉదయశ్రీ, స్వప్న ప్రమాణ స్వీకారం చేశారు.

## టాటా లైఫ్ ఇన్సూరెన్సులో
# అవార్డు అందుకున్న గ్యార మల్లేష్

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
టాటా లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆధ్వర్యంలో ఉప్పల్ లోనిఎస్ వి యం గ్రాండ్ హోటల్ లో కందికంటి విజయ్ కుమార్ ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ , టాటా లైఫ్ ఇన్సూరెన్స్ సౌత్ హెడ్ యాడాల భరణి దిల్ సుఖ్ నగర్ బ్రాంచ్ అధికారుల మధ్యలో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా టాటా లైఫ్ ఇన్సూరెన్స్ లో చేరిన మూడు నెలల్లోనే యం డి ఆర్ టి అనే అవార్డును అందుకున్న గ్యార మల్లేష్. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఇప్పుడున్న పరిస్థితులలో ఎవరికి ఎప్పుడూ ఏమవుతుందో తెలియని పరిస్థితిలో. మనం ప్రతిరోజు పేపర్ లల్లో న్యూస్ లల్లో చూస్తూనే ఉన్నాం. చిన్న వయస్సు వాళ్ళు కూడా హార్ట్ ఎటాక్ లాంటి ప్రమాదాలు జరిగి ఇంటిని పోషించే వ్యక్తి చనిపోతే ఆ కుటుంబం రోడ్డుపై పడాల్సిన పరిస్థితి కాబట్టి మనం 12 సంవత్సరాలు మనం గనక పాలసీ తీసుకుంటే దాదాపు 30 కోట్ల నుంచి 100 కోట్ల వరకు మనం బ్రతికున్నప్పుడే తీసుకోవచ్చు. ఒకవేళ అకస్మాత్తుగా మరణించిన లేదా యాక్సిడెంట్ అయ్యి బెడ్ కే పరిమితమైన మొదటగా 90 లక్షలు టాటా కంపెనీ నుంచి ఇచ్చి మళ్లీ తర్వాత 85 సంవత్సరాలు లోపు ఎప్పుడు చనిపోయినా మళ్లీ కోటి రూపాయలు వస్తాయి కాబట్టి ప్రతి ఒక్కరూ ఈ టాటా లైఫ్ ఇన్సూరెన్స్ నీ తీసుకుని మనం మరణిస్తేనే కాదు మనం బ్రతికున్నప్పుడు కూడా కొన్ని కోట్ల రూపాయలు తీసుకునే విధంగా, మనం లేనప్పుడు మన కుటుంబాలు రోడ్డు మీద పడకుండా ఉండాలంటే టాటా లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ తీసుకోవాలని ప్రతి ఒక్కరిని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో టాటా లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్లు,టీం లీడర్లు పాల్గొన్నారు.



## కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన
# యువజన నాయకుడు

**దేవరుప్పుల, విశాలభారతి:**
హైదరాబాద్ తెలంగాణ భవనంలో ధర్మాపురం గ్రామానికి చెందిన యువజన నాయకుడు రుద్రోజు ప్రదీప్ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు మర్యాదపూర్వకంగా కలిసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి గ్రామాల అభివృద్ధికి భాగస్వామ్యం చేయాలని కోరగా సానుకూలంగా కేటీఆర్ స్పందించారు అని తెలిపారు.



## ఎమ్మెల్యేకి వినతి పత్రం అందజేసిన
# మజీద్ పూర్ గ్రామ ప్రజలు

- నిరుపేదల ప్రజలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరిన గ్రామ ప్రజలు
- దేశ ప్రజలకు చెందాల్సిన భూమిని అక్రమార్కుల పరం కాకుండా కాపాడాలని కలెక్టర్‌ను కోరిన గ్రామ ప్రజలు



**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండల మజీద్ పూర్ గ్రామంలో ఉన్నటువంటి సర్వేనెంబర్ 90, 91,92,93,100,101,102లో కనుమూరి సుబ్బరాజు ద్వారా వచ్చిన 25 ఎకరాల సీలింగ్ భూమిలో మజీద్ పూర్ గ్రామంలో ఉన్నటువంటి నిరుపేద ప్రజలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. గతంలో ఈ భూమిని కొంతమంది అక్రమంగా ఇంటి అడ్రస్ తప్పుగా చూపిస్తూ రిజిస్ట్రేషన్ చేసుకోవడం కొరకు ప్లాట్ బుకింగ్ చేసుకున్నట్లు తెలిపారు.
ప్రక్రియను మాజీ సర్పంచ్ పోచంపల్లి సుధాకర్ రెడ్డి అడ్డుకోవడంతో నిలిపివేయడం జరిగిందని ఈమధ్య ఒక మంత్రి ద్వారా కూడా ప్రయత్నాలు మొదలుపెట్టినట్టు తెలుస్తుందని ఇట్టి భూమిని నిరుపేద ప్రజలైనటువంటి గ్రామస్తులకు కేటాయించాలని రంగారెడ్డి కలెక్టర్ కోరడం జరిగింది, పేద ప్రజలకు చెందాల్సిన భూమిని అక్రమార్కుల పాలు కాకుండా చూడాలని ఇట్టి సీలింగ్ భూమిని కాపాడి ఇల్లు లేని నిరుపేదలకు పంచవలసిందిగా సంగారెడ్డి కలెక్టర్ తో పాటు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోచంపల్లి సుధాకర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ కసర మోని లక్ష్మయ్య, గుత్తి నరసింహ, మేడిపల్లి అంజయ్య, కటుముల్ల శేఖర్ రెడ్డి, గద్ద ఐలయ్య, మారగానే కొమురయ్య, సిల్వేరు అంజయ్య, మేడిపల్లి శ్రీశైలం, నా రోజు రాజారాం చారి తో పాటు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## హైదరగూడలో ఆక్రమణలను
# తొలగించిన హైడ్రా



**రాజేంద్ర నగర్, విశాలభారతి:**
మండలం హైదరగూడలో ఆక్రమణలను హైడ్రా మంగళవారం తొలగించింది. ప్రజావసరాలకు ఉద్దేశించిన 1094 గజాల స్థలాన్ని కబ్జాల చేరనుంచి హైడ్రా విడిపించింది. హైదరగూడలో ఏజీ ఆఫీసు కోపరేటివ్ హౌసింగ్ సొసైటీ వాళ్ళు 2001లో నలందనగర్ కాలనీ పేరిట లేఔట్ వేశారు. అప్పట్లో హుడా అనుమతి పొందిన లే ఔట్ యిది. ఇందుకోసం భూమిని అమ్మిన వారే పక్కన ఉన్న వాళ్ల సొంత భూమిలో భాగమని పేర్కొంటూ నలందనగర్ కు చెందిన 1004 గజాల స్థలాన్ని కబ్జా చేసారు. ప్రజావసరాలకు ఉద్దేశించిన మా స్థలం కబ్జా అయ్యి దాంతో నలందనగర్ కాలనీ ప్రతినిధులు హైడ్రాకు ఫిర్యాదు చేసారు. పూర్తి స్థాయిలో సంబంధిత అధికారులతో విచారణ జరిపించిన హైడ్రా 1094 గజాల స్థలం నలందనగర్ కు చెందినదిగా గుర్తించింది. దీంతో మంగళవారం అక్కడ ఉన్న ప్రహరీని.. తాత్కాలికంగా ఏర్పాటు చేసిన షెడ్డు ను తొలగించింది. ఈ క్రమంలో ఆక్రమణకు పాల్పడినవారు అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఆందోళనకు దిగారు. రాజేంద్ర నగర్ పోలీసులు రంగంలోకి దిగి వారిని అదుపులోకి తీసుకున్నారు. పార్కుతో పాటు ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలం తమకు దక్కిందని నలందనగర్ కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేశారు.

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి

**తిరుమలగిరి, విశాలాభారతి:**
మంగళవారం తిరుమలగిరి పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో జరుగుతున్న మండల సమాఖ్య సమావేశానికి కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పాలకవర్గం అధ్యక్షారాలు టి . కవిత, కార్యదర్శి రమ్య, కోశాధికారి మామిడిలక్ష్మి, కలెక టర్ శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా ఏర్పడిన సంఘం గ్రూపులలో కొత్త సభ్యులను జరిపించాలని ప్రతి ఇంటి నుండి మహిళ సంఘ సభ్యురాలుగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు 15 ఏళ్ల నుండి 18 సంవత్సరాలు నిండిన కిషోర్ బాలికలతో సంఘాలు ఏర్పాటు చేయాలని తెలిపారు.



60 సం॥ నిండిన వారిని కూడ సభ్యులుగా తీసుకోవాలని, సంఘాలకు శిక్షణ ఇచ్చి వారు ఆర్థికంగా బలపడేలా చూడాలని తెలిపారు ఎస్ హెచ్ జి సభ్యురాలు అందరూ ఫైనాన్షియల్ ఇంక్లైజేషన్లోన్స్ తీసుకొని మళ్లీ తిరిగి సక్రమంగా కట్టే విధంగా చూడాలని అలాగే తీసుకున్న లోన్లతో వినూత్నంగా ఆలోచించి మంచి లాభదాయక ఉపాధి యూనిట్లను ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు సంఘాలలోని నాయకురాలు తప్పకుండా బాధ్యతలు కలిగి ఉండాలని ఎటువంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా ప్రతి నిరుపేద మహిళను కోటీశ్వరాలిగా తీర్చిదిద్దుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు ,డి ఆర్ డి ఓ అప్పారావు, ఆర్డిఓ వేణు మాధవరావు ,ఎమ్మార్వో హరి ప్రసాద్ ,ఎంపీడీవో లాజర్, ఏపియమ్ మధు, సిసి విజయలక్ష్మి, సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



## డిప్లమా కోర్సులకు
# కౌన్సిలింగ్ ప్రారంభం

**రాజేంద్రనగర్, విశాలభారతి:**
2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి వివిధ డిప్లమా కోర్సుల్లో ప్రవేశాల కోసం రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం లోని ఆడిటోరియంలో మంగళవారం కౌన్సిలింగ్ ప్రారంభం అయింది. మొదటి సీటు కేటాయింపు పత్రాన్ని శ్రీ వర్ధన్ కి విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ జి. ఈసి హెచ్ విద్యాసాగర్ అందజేశారు. ఈ కార్యక్రమం లో డీన్ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ పాలిటెక్నిక్స్ డాక్టర్ కె. ఝాన్సీ రాణి, డీన్ ఆఫ్ పీజీ స్టడీస్ డాక్టర్ కే బీ ఈశ్వరి, డీన్ ఆఫ్ అగ్రికల్చర్ ఇంజనీరింగ్ డాక్టర్ కే వీ రమణా రావు,కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ ఎం. మల్లారెడ్డి, ప్రొఫెసర్, ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ డాక్టర్ శ్రవణ్ కుమార్, విశ్వవిద్యాలయం వివిధ విభాగాలకి చెందిన సిబ్బంది, రాష్ట్ర ప్రభుత్వ ఎస్ సీ, ఎస్ టీ, బీ సీ సంక్షేమ శాఖల అధికారులు పాల్గొన్నారు.




## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను
# జయప్రదం చేయండి

**4లేబర్ కోడ్ లు మరియు జీవో 282 రద్దు వెంటనే చేయ్యాలి**

**చౌటుప్పల్, విశాలభారతి:**
తెలంగాణ రాష్ట్రంలో పనిగంటల పరిమితిని 8 గంటల నుండి10 గంటలకు పెంచుతూ జారీ చేసిన జిఓ నెం 282 ఉత్తర్వులను వెంటనే విరమించుకోవాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య డిమాండ్ చేశారు. మంగళవారం రోజున చౌటుప్పల్ సిపిఐ పార్టీ కార్యాలయంలో జరిగిన ఏఐటీయూసీ ముఖ్య నాయకుల సమావేశంలో ఇమ్రాన్ మాట్లాడుతూ బ్రిటిష్ కాలం నాటి నుండి పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం మార్చి 4 లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందని.కార్మికుల శ్రమను కారు చౌకగా మరింత దోపిడీ చేసేందుకు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 8 నుండి 10 పని గంటలను పెంచి తీరని అన్యాయం చేసిందని విమర్శించారు. కార్మిక వర్గం 4 లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా పోరాడుతున్న సమయంలో కేంద్ర బిజెపి ప్రభుత్వ బాటలోనే రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నడవడం కార్మికుల పట్ల కేంద్ర,రాష్ట్ర పాలకుల ఆలోచన ధోరణి తేటతెల్లమైందని విమర్శించారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కార్మిక వ్యతిరేక ఉత్తర్వులను రద్దు చేయాలని లేకపోతే కార్మిక ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.నేడు జరిగే సార్వత్రిక సమ్మెలో జిల్లాలోని కార్మికవర్గం పెద్దఎత్తున కదిలి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పిల్లి శంకర్,మండల అధ్యక్షులు టంగుటూరి రాములు,సివిల్ సప్లై హమాలీ యూనియన్ అధ్యక్షులు పాపగళ్ల శంకరయ్య,ఆటో ట్రాలీ యూనియన్ అధ్యక్షులు బెండద రమేష్,శ్యామల రమేష్, సంగే సురేష్, పరమేష్, లింగస్వామి, స్వామి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వైఎస్సార్
# 76వ జయంతి

**ఆర్మూర్, విశాల భారతి:**
దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతిని నందిపేట్ మండల కేంద్రంలో మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలను కొనియాడారు. వైయస్సార్ లేకపోవడం కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మంద మహిపాల్, పిప్పెర సాయారెడ్డి, సిలిందర్ లింగం, దశ గౌడ్,మదర్ బాయ్, కిష్ట గౌడ్, దేవేందర్, తుక్కన్న, మన్నేసాగర్, గంగాధర్, ఫరీద్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి చర్యలు: కళ్లెం

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి మార్నింగ్ వాక్ లో భాగంగా కాలనీవాసులు ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ తిరుమల హౌసింగ్ కాలనీలోని సమస్యలు కాలనీలో చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు కాలనీలోని భూగర్భ డ్రైనేజ్, సీసీ రోడ్ల సమస్యలను కార్పొరేటర్ కి వివరించగా, అధికారులతో సమీక్షించి వీలైనంత త్వరగా కాలనీవాసుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. ఈ సమావేశంలో కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

